# కొత్తపాటి విజయలక్ష్మి

# మచ్చ

కనిపించే 'మచ్చలు' కలవర పరుస్తాయి

కనిపించని మచ్చలు కలలకుచ్చులు బిగిస్తాయి

పార్వతీ.. ఈజీచైర్లో జారగిలి పడుకున్న నేను నిటారుగా లేచి కూర్చున్నాను.

ఇవ్వాళ మధ్యాహ్నం సాయింత్రం సంధ్య వేళ, మూడు ఋతువులు ఒకేసారి వచ్చినట్లు వానతుంపర, ఉక్క. ఆకాశాన అక్కడక్కడ నీటిమబ్బులు విరగాసిన వెన్నెలలా బంగారు రంగు ఎండ పచ్చని పడమటి కొండలపై మా ఇంటిపై గార్డెన్లోవున్న పూలమొక్కలపై పచ్చి గడ్డిపై ఒకటనేమిటి? ప్రకృతి శోభాయమాన, ఓహ్, ఆ అందాల్ని ఆస్వాదిస్తూ పరవశిస్తూన్న నేను ఉలికిపాటుగా కదిలాను.

ఆ గొంతు

ఆ స్వరం

ఎప్పుడో నాకు పరిచితం. నాలుగు పదులు వెనక్కిచూస్తే లంగా ఓణీలో మిసమిసలాడే దొరవయసు నాది. అతను అతను అన్నాడు. మళ్ళీ మరచిపోయావు. హు మరచిపోలేవు నిష్ఠురం.

నా కనులు ఓనాటి అతని రూపం వెతుకుతున్నాయి. రెప్పవాల్చకుండా.

అచ్యుతాన్ని పార్వతీ! అన్నాడతను అలాగే నవ్వుతూ.

ఓ నువ్వా రా "కూర్చో". కంగారుగా కన్నుల్లో కమ్మిన నీటి తెరవనిటు చంగుతో అద్దుకుంటూ లేచి నుంచుని అతనికి కుర్చీ చూపించాను.

ఎన్నెన్నో జ్ఞాపకాలు. గతం గజిబిజిగా కదులుతూంది. ఎందుకో గుండె వేగంగా కొట్టుకుంటూంది.

నేనూ నిన్ను మరచిపోయేవాణ్ణేమో! కాని ఈ మచ్చ? కుడిచేతి మండచూపించాడు.

ఆనాటి నా చిలిపితనం, నా అల్లరి, అతని మండమీద కాలిన తెల్లని మచ్చ. బొల్లిలా నా మనస్సు పచ్చిగా తయారయింది.

ముఖంలో కనుల్లో విషాదం, కదిలిందేమో! మరి నేను రావటం నీకు ఇష్టం కాదులా ఉంది ఇబ్బందిగా అన్నాడు.

అహ అదేంకాదు. అతని మాటమధ్యలో తడబాటుగా అని నవ్వబోయాను.

మరి?

అతని ప్రశ్నకు అవును నలభై సంవత్సరాల తర్వాత వచ్చి పార్వతీ! అని ఎదుర నిల్చుంటే? నవ్వాను నా నవ్వుతో అతను నవ్వు కలిపాడు.

పిల్లలూ మీవారూ? అని నావైపు చూశాడు.

ఇద్దరు ఆడపిల్లలు. అత్తవారింట ఉన్నారు. మావారు స్వగ్రామం వెళ్ళారు. చెప్పాను.

అచ్యుతం ఎందుకో ఊపిరిపీల్చి వదిలాడు. ఒకసారి చుట్టూతా చూసి ఇల్లు బాగుంది. స్వంతమా! అడిగాడు.

ఆ స్వంతమే. ఇంకేమన్నా మాట్లాడుదూ! అన్నాను.

మాట్లాడెయ్యనా? ఏమీ అనుకోవుకదూ! నాకళ్ళల్లో సూటిగా చూశాడు.

ఊ.. మాట్లాడు, భయమా? నవ్వాను.

నీ నవ్వులో అల్లరి చిలిపితనం ఏమయ్యాయి. పార్వతీ! పిచ్చిప్రశ్న. ఇంకా అవన్నీ చూడాలనుకోవటం నా దురాశ.. ఊ.. నువ్వే మాట్లాడుదూ! అన్నాడు పలచగా పట్టబుట్టయిన తలని నిమురుకుంటూ.

అరె, నిన్ను చూడగానే ఏమయ్యానే. కనీసపు మర్యాద, కూర్చోమనటం, కాఫీ మంచినీళ్ళు ఏవన్నా ఇవ్వడం, కుశలప్రశ్నలు వెయ్యటం, ఆశక్తిగా నీ వివరాలు తెలుసుకోవటం, ప్చ్ అన్నీ మరచి పోయాను. కాఫీ ఇవ్వనా? అడిగాను.

వద్దులే తర్వాత ఇద్దువులే. నిన్ను చూస్తూ నీమాటలు వింటూ నవ్వులతో పరవశిస్తూ, ఆయన అదృష్టవంతుడు? అని ఆగినావైపు

చూశారు.

ఊఁ. ఫర్వాలేదు చెప్పు ఏమీ అనుకోను అన్నాను నవ్వబోతూ.

నా జీవితం చవిటినేల అయిపోయింది పార్వతీ! నువ్వు చేశావే_ నేను చేసుకున్నానో తెలియదు.

రెండు నిమిషాలు నిశ్శబ్దం.

నాగుండె వేగంగా కొట్టుకుంటుంది. ఎదురుగా అచ్యుతం కూర్చుని మాట్లాడుతున్నాడు. ఇది కలా! వాస్తవమా! భ్రమిస్తున్నానా. భగవాన్ కల అయిపోవాలి అనుకున్నాను.

నీతో నాబాల్య స్నేహం చివురుకొమ్మ అంచులతో పుష్పించి ఫలించబోతున్నవేళ మనం దూరమయ్యాము. నా మనసులోని మాట నీకు చెప్పలేకపోయాను. నాకు వచ్చిన సంబంధాలన్నీ ఏదో వంక. పెట్టి నచ్చలేదని తోసిపుచ్చాను. నాకు పెళ్ళిచెయ్యాలని శతవిధాల ప్రయత్నించి విఫలులైన అమ్మ నాన్న గతించిపోయారు. దేశదిమ్మరి నైనా బికారిలా తిరిగాను. పిచ్చివాడిలా ఏకాంతంలో రోదించాను. ఇప్పుడు పట్నంలో ఒకషావుకారు కొట్లో పద్దులు రాసే గుమస్తాని.

గబగబాపాఠం అప్పగించినట్లు చెప్పేసి దీర్ఘంగా ఊపిరి పీల్చివదిలాడు అచ్యుతం.

ప్చ్. ఇంకేమన్నా ఉందా? చెప్పేయ్ అన్నా వచ్చే దుఃఖాన్ని బాధని గొంతులో నొక్కేస్తూ.

ఒకపాత మిత్రుడు. నువ్వు ఈ ఊళ్ళో ఉన్నావని అనిపిస్తే ఇన్నాళ్ళకసారి చూసెయ్యాలని, నా మనసు పుస్తకం చదివెయ్యాలని, ఏడ్చే హృదయం కనులు తుడిచెయ్యాలని మండే గుండెమీద చల్లని నీళ్ళు చిలకరిద్దామని, ఇప్పటి పిల్లలేం చేస్తారంటావ్? చెమర్చిన కనులు అద్దుకుని జీరబోయిన గొంతుతో అడిగాడు. తర్వాత కట్టుబాట్ల నెదిరించి ఒకటవుతారు. అని ఏడ్చేశాడు అచ్యుతం.

చప్పున లేచి అతని తలనిమిరి కనులు అద్ది ఓదార్చాను జరిగిపోయింది విచారించకు అని.

తర్వాత ఇంకేమీ అతనుమాట్లాడలేదు. నేనిచ్చిన టీ తాగి వస్తానని లేచాడు. మంచిది అన్నాను. ఉహాతీత్ సంఘటనకు, శిలాప్రతిమనయ్యానేమో!

మేం ఈ ఊరి నుంచి వెళిపోతున్నాం



పార్వతీ! అని అచ్యుతం అంటే శుభం అంది తను అల్లరిగా అతని ముఖం చిన్నబోయింది. పో... నువ్వంతె అని నవ్వి ఊరుకున్నాడు ఆవ్వాల్టికి.

నీగుర్తుగా నాకేమన్నా ఇవ్వవూ! అడిగాడు ఆరాధనగా చూస్తూ వెళ్తూన్న రోజు అచ్యుతం.

మండమీద మచ్చుందిగా అన్నాను. నీరు నిండిన కనులతో అతని వైపు చూసినవ్వబోతూ.

చప్పున మచ్చున్న మండ ముద్దుపెట్టుకుని. వంచి ఉన్న నాముఖాన్ని గెడ్డం క్రింద చెయ్యుంచి ఎత్తి పట్టి నా ముఖంలోకి చూస్తూ, అరె కన్నుల్లో నీరు పెదవులపై నవ్వు చాలు అర్థమైపోయావు, అన్నాడు.

అచ్యుతం అన్నాను రుద్ధస్వరంతో. నాకేమిటో దుఃఖం వస్తూంది. అతను వెళ్ళిపోవటం సహించలేకపోతున్నాను.

ఉండువెళ్తాను అంటూ చొరవగా బుగ్గమీద చిటికవేసి వెళిపోయాడు.

అతను రోడ్డుమళ్ళేవరకూ చూశాను. గదిలో కెళ్ళి కాస్సేపు ఏడ్చాను.

తర్వాతి రోజుల్లో అమ్మా నాన్న సంబంధాలు తెస్తూంటే ధైర్యం చేసి అమ్మతో అన్నాను. అచ్యుతం అన్నానో లేదో అమ్మ చీదరించుకుంటూ వాడికేముందని? ఇల్లావాకిలా భూమా పుట్రా? నాలుగు గిన్నెలన్నా లేవు అచ్యుతాన్ని పెళ్లాడు తుందట అని, వాడి తల్లి కాపుది తండ్రి బ్రాహ్మడు, ఛీ అంది. ఓనాటి యాక్సిడెంటులో అమ్మపోయింది. నాన్న నావట్ల ఉదాశీనంగా ఉండిపోయారు. అన్నలు పట్టించుకోలేదు. నాజీవితం గురించి ఆలోచించాను. మా మేష్టారు గారి సూచనతో సహాయంతో నా చదువు అర్హతతో హయ్యర్గ్రేడు ట్రెయినింగయి టీచరుగా జీవితం దొర్లించాను. నా జీవితం చవిటినేలే! అయినా అచ్యుతానికి చెప్పలేదు. ఎందుకో చెప్పాలనిపించలేదు.

నేను గృహిణిగా హాయిగా బ్రతుకుతున్నానని ఊహించి ఉంటాడు విరక్తిగా నవ్వుకున్నాను.

'మచ్చ' గతం కనులముందు కదిలింది. అవ్వాళ దీపావళి పండుగ. సాయంత్రం బాణాసంచా సరదాగా కాల్చుకుందాం అని అచ్యుతం పిలిచాడు. ఎప్పటిలానే, అమ్మజాగ్రత్తలు చెబుతూ పంపించింది. అచ్యుతం వాళ్ళిల్లు పిల్లలతో సందడిగా ఉంది.

ఎప్పుడు ఏం పడి మంటలేచిందో నావోణీలంగా ఎలా అంటుకున్నాయో తెలియదు. అమ్మో, అమ్మో అరుపులు,అచ్యుతం, మంటలు ముద్దల్లు లాగివిసిరి, లంగా వోణీ జాకెట్టు నావంటిమీద బట్టలు తీసేశాడు. భయంబాధ నేనుమూలుగుతూ పడిపోయాను తర్వాత అందరూ విచారించటం దీపావళి పండగనే. ఏ అఘాయిత్యమో ఎక్కడో చెయ్యనిదే ఈ ఫండగవెళ్ళదు అని తిట్టుకోవటం జరిగాయి. చేతులు బాగా కాలి గాయమై చిన్న మచ్చ మిగిలిపోయింది మండ మీద అచ్యుతానికి.

గాయాలు మాని పొత్తి కడుపుమీద చిన్న మచ్చ మిగిలింది నాకు అచ్యుతం జ్ఞాపకంగా.

అచ్యుతాన్ని జన్మలో చూస్తాననుకున్నానా? లేదు.

మచ్చకనుపించినప్పుడల్లానాకుఅచ్యుతం కనుపిస్తున్నాడు. అలానే మచ్చలో నన్ను చూస్తున్నాడు అచ్యుతం. వళ్ళు విరుచుకుని గాఢంగా నిట్టూర్చి ఓసి దీపావళి నువ్వొక్కతే ఏదో కాల్చికాని వెళ్ళవు కదా! అని నవ్వుకున్నాను. అప్పటినుంచి దీపావళి చెయ్యటం మానేశాను.

*